# INTENSIVE TRAINING PROGRAMME (ITP - TWD)- 2020

## (విస్తృత శిక్షణా కార్యక్రమం – 2020)

## ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) ఉపాధ్యాయులకు
## (SGTs & LFL HMs)

## బోధనాభ్యసన వ్యూహాలు – నైపుణ్యాలపై
## శిక్షణా కార్యక్రమం


Prepared BY

T RAMLAL, OSD (EDN)

O/o COMMISSIONER OF TRIBAL WELFARE, DSS BHAVAN, MASABTANK,
HYDERABAD – 500028

CONTACT: 8978718062 E-MAIL: ramlaltejavath@gmail.com

# DAY - 2

# Session – 1

## (9.30 AM  to 10.00 AM)

## Recall and Recapitulation

# Group Discussion on

# EXERCISE-1

**(10.00 AM to 11.00 AM)**

**(అభ్యసన ఫలితాలను గుర్తించుట మరియు ప్రదర్శించుట)**

# LOC Sheet

తరగతి: సబ్జెక్టు: గ్రూప్ పేరు-

| విషయాంశం | అభ్యాసన ఫలితం | కావలసిన పూర్వ భావనలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

# Feedback

**Duration : 8-10 Minutes**

# TEA BREAK

**(11.00 AM to 11.15 AM**

# DAY - 2

## Session – 2

**(11.15 AM  to 12.15 PM)**

# తెలుగు

## అభ్యాసన ఫలితాల సాధన – బోధన వ్యూహాలు

# భాష అనగా నేమి?

- భావ గ్రహణాలకు బావ ప్రకటనలకు తోడ్పడేది భాష.

✓ మానవ నాగరికతకు భాష ఆదిమానవుడి నుండి ఆధునిక మానవుడి వరకు అనేక పరిణామాలలో ప్రధాన పాత్రనుపోషించింది.

✓ భాష సార్వత్రిక, సార్వజనీనం.

✓ లిపిలేని భాషలు ఉన్నాయి కానీ, ధ్వనులు లేని, మాటలు లేని భాషలు లేవు.

✓ భాష సైతం అద్భుతంగా ఆయా జాతుల అవసరాలను తీర్చగల స్థాయిలో ఉంది.

✓ భాష మానవునికి ప్రసాదించబడిన ఒక వరం. భాష వల్లనే మానవుడు తన జ్ఞానాన్ని పంచుకోగలుగుతున్నడు.

✓ ఇతర వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడటానికి భాష ఉపకరిస్తుంది.

## బాల్యంలో (పిల్లలకు) భాష ఏ విధముగా ఉపయోగ పడుతుంది?

- చాలామంది భాష పరస్పర భావ ప్రసరణ కొరకే అని భావిస్తారు.
- ఆలోచనలకు, అనుభూతులకు, ప్రతిస్పందనలకు ప్రధాన సాధనము అని మరిచిపోతుంటారు.
- బాల్యంలో పిల్లల మూర్తిమత్వాన్ని, సామర్థ్యాలను నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహిస్తుంది.
- అంతేకాక పిల్లలు అవగాహన, ఆసక్తులు, సామర్థ్యాలు, వైఖరులు, విలువల పై ఎంతో ప్రభావాన్ని చూపుతుంది.

# పిల్లలు భాషను ఎలా నేర్చుకుంటారు?

- మనకు అర్థం అయితేనే తరగతి గదిలో భాష విషయంలో మంచి ఫలితాలు వస్తాయి.
- **పిల్లలు పాఠశాలలకు వచ్చేసరికి వారు గతంలో భాషలను నేర్చుకున్న సహజ విధానానికి తరగతి గదిలో నేర్చుకుంటున్న కృత్రిమ విధానానికి తేడా ఉంటుంది.**
- దాంతో అభ్యసనపై  అది చెడు ప్రభావం పడుతుంది. పిల్లవాడిలో అనాసక్తత మొదలవుతుంది.
- ఉపాధ్యాయుడు తాను  ఒక **భాషను** బోధిస్తున్నానని ఆలోచించడం దానికి అనుగుణంగా ఆ భాషలో ఉండే *నియమాలు వాక్యనిర్మాణ విధానాలు మొదలైన విషయాలను చెప్పడం మొదలు పెట్టేసరికి పిల్లల్లో అయోమయం మొదలవుతుంది.* నేర్చుకుంటున్నది తమకు తెలిసింది కాదనే భావన మొదలవుతుంది.
- తమ మాతృ భాష ఏదైనా సరే ప్రపంచంలో ప్రతి బిడ్డ తన అవసరాలను ప్రయోజనాలను తీర్చుకోవడానికి నెరవేర్చుకోవడానికి భాషను ఉపయోగించుకుంటారు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడమే భాష ప్రధాన ఉద్దేశం.
- **అటువంటి  భాషను పిల్లలకు తరగతి గదిలో బోధించి అభ్యసన ఫలితాలను సాధించడానికి అనేక పద్ధతులు ఉన్నాయి.**

# తెలుగు భాష-విద్యా ప్రమాణాలు-అభ్యాసన ఫలితాలు

## 1. వినడం, అర్థం చేసుకొని, ఆలోచించి మాట్లాడటం:-

**ఈ సామర్థ్యంలో ఆశించే అభ్యసన ఫలితాలు ఏమిటి?**

1) ఉపన్యాసాలు, సందేశాలు, వక్తృత్వాలు, వార్తలు, కథలు విని, అర్థం చేసుకొని ప్రతిస్పందించగలగాలి.

2) సమర్థిస్తూ లేదా విభేదిస్తూ / విశ్లేషిస్తూ మాట్లాడగలగాలి.

4) పద్య తాత్పర్యాలను, గేయ / పాఠ్య సారాంశాలను చెప్పగలగాలి.

5) కవి యొక్క ఆలోచనను, పాత్రల స్వభావాన్ని వివరించి చెప్పగలగాలి.

6) చిన్న చిన్న సంఘటనలను వర్ణించగలగాలి.

8) ఇచ్చిన అంశాన్ని గురించి మాట్లాడగలగాలి, చర్చించగలగాలి.

9) పద్యాలు, గేయాలు రాగయుక్తంగా, భావయుక్తంగా పాడగలగాలి.

## ఈ సామర్థ్య సాధనలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

1) శ్రద్ధతో, ఏకాగ్రతతో వినకపోవడం.

2) ఉపాధ్యాయుడు చెప్పే అంశాన్ని అర్థం చేసుకోకపోవడం.

3) ఆత్మ విశ్వాసం లేకపోవడం. బిడియం వల్ల మాట్లాడలేకపోవడం.

4) అందరు విద్యార్థులు భాగస్వాములు కాకపోవడం.

5) ఉచ్ఛారణ దోషాలు కలిగి ఉండడం. ఒక అంశాన్ని వేరే కోణంలో అర్థం చేసుకోవడం.

6) గేయాలు అభినయంతో పాడలేకపోవడం.

7) విద్యార్థుల్లో భాష నేర్చుకోవాలనే ఆసక్తి లేకపోవడం.

8) బోధనాభ్యసన ప్రక్రియలు విద్యార్థి కేంద్రీకృతంగా కాకుండా ఉపాధ్యాయ కేంద్రంగా నిర్వహించబడడం. ఈ సామర్థ్యానికి తక్కువ ప్రాధాన్యతనివ్వడం.

9) ఉపాధ్యాయుడు విద్యార్థులను అనుబంధ ప్రశ్నలు అడుగకపోవడం.

10) విద్యార్థుల చేత మాట్లాడించడానికి తగిన కృత్యాల రూపకల్పన చేయకపోవడం.

11) విద్యార్థులను సొంతమాటల్లో చెప్పడాన్ని ప్రోత్సహించకపోవడం.

12) విద్యార్థులు చూసిన అంశాల గురించి మాట్లాడించకపోవడం.

## 2. ధారాళంగా చదువడం అర్థంచేసుకొని ప్రతిస్పందించడం:-

### ఈ సామర్థ్యంలో ఆశించే అభ్యసన ఫలితాలు  ఏమిటి?

- ✓ పద్యం, వచనం, పాట, గేయం, సంభాషణ, పట్టిక తదితర అంశాలను ధారాళంగా స్పష్టంగా చదువగలగాలి. అవగాహన చేసుకోగలగాలి. అభిప్రాయం చెప్పగలగాలి.
- ✓ చదువుతున్న అంశాలలోని కీలకాంశాలను గుర్తించగలగాలి.
- ✓ అంశానికి శీర్షికను సూచించగలగాలి. అర్థం చేసుకొని ప్రతిస్పందించగలగాలి.
- ✓ పరిచిత అపరిచిత అంశాన్ని అర్థం చేసుకొని పట్టికలు రాయడం, ప్రశ్నలు తయారుచేయడం, ఖాళీలను పూరించడం, తప్పొప్పులు గుర్తించడం, పోలికలు రాయడం, మొదలైనవాటిపై తన అభిప్రాయాలను మౌఖికంగా మరియు లిఖిత పూర్వకంగా వ్యక్తీకరించగలి. చదివిన అంశంలోని సామెతలను, జాతీయాలను గుర్తించగలగాలి.
- ✓ లిఖిత రూపంలో వ్యక్తీకరించగలగాలి. విద్యార్థి స్థాయికి అనుగుణంగా అభ్యాసాలకొరకు వివిధ రూపాల్లో అంశాలు సిద్ధం చేసుకుంటే సాధనకు ఉపయుక్తంగా ఉంటుంది.
- ✓ గేయం పద్యం భావం ఆధారంగా పంక్తులను గుర్తించగలగాలి.

## ఈ సామర్థ్య సాధనలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

* విద్యార్థులు స్పష్టంగా ధారాళంగా చదవలేకపోవడం.
* చదివిన విషయాన్ని అర్థం చేసుకోలేకపోవడం.
* ప్రశ్నలకు జవాబులు రాయలేకపోవడం.
* ప్రశ్నలు తయారుచేయలేకపోవడం.
* కీలక పదాల గుర్తింపులో వెనుకబాటు.
* ప్రశ్నకు చెందిన పదం పేరాలో వెతికి ఆ వాక్యం యథాతథంగా రాయడం.

## 3. స్వీయ రచన:-

**భావ వ్యక్తీకరణ రెండు రకాలు :**

1) మౌఖిక భావ వ్యక్తీకరణ

2) లిఖిత పూర్వక భావ వ్యక్తీకరణ

* ఆలోచించి, అర్థం చేసుకొని మాట్లాడడం – **మౌఖికం**

★ స్వీయరచన – **లిఖిత పూర్వక భావ వ్యక్తీకరణ.**

విద్యార్థి తాను చదివిన, విన్న, నేర్చుకున్న, పరిశీలించిన అర్థం చేసుకున్న అంశాలను తన సొంత ఆలోచనలతో తనదైన శైలిలో రాయగలగడమే స్వీయరచన.

* ఎస్.సి.ఎఫ్. –2011 నిర్దేశించిన విధంగా బట్టీ విధానం రూపుమాపాలంటే సొంతమాటలలో రాయడాన్ని ప్రోత్సహించాలి.

* స్వీయరచనలో భాగంగా ఒక అంశాన్ని కుదించి రాయవలసి ఉంటుంది.

## ఈ సామర్థ్యంలో ఆశించే అభ్యసన ఫలితాలు ఏమిటి?

* విద్యార్థులు తాము విన్న, చదివిన, అర్థం చేసుకున్న విషయాలను అనుభూతులను, అనుభవాలను సొంతమాటలలో స్పష్టంగా రాయగలగాలి.

* విభిన్న సందర్భాలలో రాసేటప్పుడు విద్యార్థులు అవసరమైన నూతన పదాలు వాక్య నిర్మాణాలు, జాతీయాలు, సామెతలు మొదలగు వాటిని తగురీతిలో ఉపయోగించగలగాలి.

* విద్యార్థి ఏదైనా రచనను, విషయాన్ని చదివి, రచయిత యొక్క ఉద్దేశాన్ని అర్థం చేసుకొని, దానికి తన స్వీయ. అనుభవాలను అన్వయించుకొని సమర్థించడం లేదా వ్యతిరేకించడం చేయగలగాలి.

★ విరామ చిహ్నాలను పాటిస్తూ, వాక్య భేదాలను సందర్భోచితంగా ఉపయోగించి రాయగలగాలి.

★ గేయం, పాఠం సారాంశాలను సొంతమాటలలో రాయగలగాలి.

* సూచించిన నిడివికి (5 వాక్యాలు/10 వాక్యాలు) తగ్గట్టుగా సమాధానాలు రాయగలగాలి.

## ఈ సామర్థ్య సాధనలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

* **సొంతంగా రాయాలనే ఆలోచన లేకపోవడం.**
  - గైడ్లు, స్టడీ మెటీరియళ్ళ , ఇతరుల నోటుపుస్తకాల నుండి చూసి రాయడం. సూచించిన నిడివిలో సమాధానం రాయలేకపోవడం.
  - తరగతి గదిలో సామర్థ్య నిర్వహణలో విద్యార్థులందరూ భాగస్వాములు కాకపోవడం.
* **లేఖనా దోషాల కారణంగా విద్యార్థులు రాయడానికి వెనుకంజవేయడం.**
  - భావాలను క్రమపద్ధతిలో వ్యక్తీకరించలేకపోవడం.
  - పేరాలుగా కాకుండా పాయింట్ల వారీగా సమాధానములు రాయడం.
* ఒక విషయాన్ని సమర్థిస్తూ / విభేదిస్తూ సహేతుకంగా రాయలేకపోవడం.
* కవి రచనా శైలిని వివరించలేకపోవడం.
* ఒక వాక్యం / కవి / మాట యొక్క ఉద్దేశాన్ని, అంతరార్థాన్ని రాయలేకపోవడం.

## 4. సృజనాత్మకత :-

భావాలను అందంగా, ఆకర్షణీయంగా ఆవిష్కరించడమే సృజనాత్మకత. “అభివ్యక్తి” ప్రధానంగా సాగుతుంది. ఆభావాలను వ్యక్తీకరించడం అందరిలో ఉన్నా సమాన స్థాయిలో ఉండదు.

- విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి ఉంటుందా?
- సృజనాత్మకతవల్ల ప్రయోజనమేమిటి?
- సృజనాత్మకతలో విద్యార్థి ఎలా రాణించగలడు?

## ఈ సామర్థ్యంలో ఆశించే అభ్యసన ఫలితాలు  ఏమిటి?

* పిల్లలు ఒక ప్రక్రియలో ఉన్న పాఠ్యాంశాన్ని మరో ప్రక్రియలోకి మార్చగలిగే నైపుణ్యాన్ని పెంపొందించగలగడం.

* చిన్న చిన్న కవితలు, గేయాలు రాయగలగడం.

సూక్తులు, నినాదాలు సొంతంగా రాయగలగడం.

* సంభాషణలు కూర్చగలగడం.

* కరపత్రాలు, అభినందన పత్రాలు రాయగలగడం.

* పోస్టరు, ఆహ్వానపత్రాలు తయారుచేయగలగడం.

* ఇంటర్వ్యూ కోసం సొంతంగా ప్రశ్నలు తయారుచేసుకోగలగడం.

* ఏకపాత్రాభినయం కోసం తగిన మాటలు రాయగలగడం.

## ఈ సామర్థ్య సాధనలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

* కవితలు, గేయాలు వంటి ప్రక్రియలు సొంతంగా రాయగలమనే నమ్మకం లేకపోవడం.

* సొంతంగా ప్రయత్నించకపోవడం. గైడ్లలో సమాధానాలు దొరకడంవల్ల విద్యార్థులు సొంతంగా ఆలోచించే శ్రమ తీసుకోకపోవడం.

* రాత సమస్యలు, లేఖన దోషాలవల్ల కూడా రాయడానికి ఇష్టపడకపోవడం.

* వివిధ సృజనాత్మక ప్రక్రియల మీద పూర్తి అవగాహన కలిగియుండకపోవడం.

* సృజనాత్మక ప్రక్రియను ఎట్లా సాధించాలో తరగతి గదిలో సరిగా గ్రహించకపోవడం.

* ఇతర విద్యార్థుల నుండి వచ్చే విభిన్న రూపాలను స్వాగతించి ప్రోత్సహించకపోవడం.

## 5. పదజాల సామర్థ్యం: :-

### పదజాల సామర్థ్యమంటే?

- భాషకు పరిపుష్టిని కలిగించేది ఆ భాషలోని పదజాలం.
- సందర్భోచితమైన సమర్థవంతమైన పదప్రయోగ నైపుణ్యము వక్త లేదా రచయిత యొక్క ఆలోచనా పరిణతికి, వ్యవహారకుశలతకు, వ్యక్తీకరణ సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది

**ఒక పదము యొక్క అర్థము తెలుసుకున్నంత మాత్రాన అది పదజాల సామర్థ్యం అనిపించుకుంటుందా!**

ఉదాహరణ:-

“దేవుడు ఒక్కడే. మనుషులంతా ఒక్కటే”

**Video Play**

## ఈ సామర్థ్యంలో ఆశించే అభ్యసన ఫలితాలు ఏమిటి?

- నూతన పదాలకు అర్థాలను తెలుసుకొని, ఆ నూతన పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించగలగాలి.
- ధ్వన్యనుకరణ పదాలను గుర్తించి ప్రయోగించగలగాలి.
- వ్యతిరేక పదాలను గుర్తించి ప్రయోగించగలగాలి.
- చదివిన / విన్న అంశంలోని కీలక పదాల భావనను అర్థం చేసుకొని సందర్భోచితంగా వినియోగించగలగాలి.
- జాతీయాలను గుర్తించగలగాలి. వాటిని సొంతవాక్యాల్లో ప్రయోగించగలగాలి.
- సామెతలను గుర్తించగలగాలి. వాటిని సొంతవాక్యాల్లో ప్రయోగించగలగాలి. వ్యవసాయం, నృత్యం, సంగీతం, హస్తకళ... మొదలైన వృత్తి సంబంధమైన పదజాలాన్ని అర్థం చేసుకోగలగాలి. అవసరమైన సందర్భాల్లో వాటిని ప్రయోగించగలగాలి.
- గళ్ళ నుడికట్టు, భావనాచిత్రం మొదలైన భాషా క్రీడలను ఉత్సాహంతో నిర్వహించగలగాలి.
- అవసరమైనచోట్ల పదాల ఉత్పత్తికి (వ్యుత్పత్త్యర్థం) మూలం గుర్తించగలగాలి (ఉదా: జలజం)

# ఈ సామర్థ్య సాధనలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

- నూతన / కఠిన పదాలకు అర్థాలను చెప్పలేకపోవడం.
- అర్థాలు తెలిసినా సొంతవాక్యాల్లో ప్రయోగించలేకపోవడం.
- కీలక పదాల యొక్క భావనను గుర్తించలేకపోవడం.
- జాతీయాలను / సామెతలను సొంతవాక్యాల్లో ప్రయోగించలేకపోవడం.
- జాతీయాల, సామెతల ప్రయోగానికి తగిన సందర్భాన్ని గుర్తించలేకపోవడం.
- వ్యవసాయం, నృత్యం, సంగీతం, హస్తకళ...... మొదలైన వృత్తి సంబంధమైన పదజాలాన్ని అవసరమైన సందర్భాల్లోప్రయోగించలేకపోవడం.
- నానార్థాలను, పర్యాయపదాలను గుర్తించలేకపోవడం. వివిధ సందర్భాల్లో ప్రయోగించలేకపోవడం.
- పదాలకు ఉత్పత్తిని గుర్తించలేకపోవడం.
- గళ్ళనుడికట్టు, భావనాచిత్రం మొదలైన భాషా క్రీడలను నిర్వహించలేకపోవడం.

## 6. భాషాంశాలు (వ్యాకరణాంశాలు):-

నేడు విద్యార్థులు వ్యాకరణం పట్ల నిరాసక్తతను కనబరచడం భాషా సామర్థ్యాల అవగాహనకు ఆటంకంగా మారుతున్నది. ఉపాధ్యాయుడు భాషాంశాలు, వ్యాకరణాంశాలపట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగించేలా నూతన పద్ధతులలో భాషాబోధన కొనసాగించినప్పుడు, వ్యాకరణం సులభ సాధ్యమైన అంశంగా ఫలవంతమవుతుంది.

## ఈ సామర్ధ్యంలో ఆశించే అభ్యసన ఫలితాలు ఏమిటి?

* వ్యాకరణాంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.

* వర్ణమాల, విభాగాలు, భాషాభాగాలు, విభక్తులు, సంధిపదాలు, సమాస పదాలు కలుపడం, విడదీయడం మొదలైన వాటిని చేయగలగాలి.

* విద్యార్థులు రాసేటప్పుడు పదాలను, వాక్యాలను, జాతీయాలను, సామెతలను, విరామచిహ్నాలను, కాలాలు, క్రియలు, విశేషణం మొదలైన వ్యాకరణాంశాలను ఉపయోగించగలగాలి.

భాషాభాగాలు, విభక్తులు, సంధులు, సమాసాలు, క్రియాభేదాలు, వాక్యభేదాలు స్పష్టంగా గుర్తించగలగాలి.

- విద్యార్థి నిత్యజీవితంలో వ్యాకరణాన్ని / భాషాంశాలను ప్రయోగించగలగాలి.
- సంధి సూత్రాలను సొంతమాటల్లో రాయగలగాలి. సందర్భోచితంగా వాక్య ప్రయోగం చేయగలగాలి.
- అలంకారాలు, ఛందస్సు లక్షణాలను సమన్వయం చేస్తూ, అర్థవంతంగా సొంతమాటల్లో వివరించగలగాలి.

## ఈ సామర్థ్య సాధనలో ఎదురవుతున్న సమస్యలు ఏమిటి?

* విద్యార్థికి వ్యాకరణం పట్ల తెలియని భయం ఏర్పడటం.

* ప్రస్తుతం భాషాధ్యయనంలో వ్యాకరణం అంతగా అవసరం లేదనే దురభిప్రాయం ఉండటం.

* సంధి సూత్రాలను బట్టీ విధానంలో నేర్చుకోవడం.

సంధి, సమాస పదాలకు మధ్య తేడాలను గుర్తించలేకపోవడం.

పారిభాషిక పదాలు అర్థం చేసుకోలేకపోవడం.

తెలుగు, సంస్కృత పదాల వ్యత్యాసం గుర్తించలేకపోవడం.

వాక్యభేదాల అభ్యాసం తరగతి గదిలో జరగకపోవడం.

ద్విగు, బహుబ్రీహి సమాసాల మధ్య తేడాలు గుర్తించడంలో లోపం.

* గణ విభజనలో 'ర' కారం (రేఫ C) వచ్చినప్పుడు గురు, లఘువుల గుర్తింపులో తడబాటు.

# తెలుగు భాషను బోధించడానికి

# కొన్ని సాధారణ బోధన పద్ధతులు


## (బోధన వ్యూహాలు)

# ముఖ్యమైన అభ్యసన వ్యూహాలు

## * మేధోమథనం (Brain Storming)

- మేధోమథనం వ్యూహాన్ని ముఖ్యంగా పిల్లలను ఆలోచింపజేయడం, ఉత్తేజపరచుటకు మరియు వారి అభిప్రాయాలను తెలుసుకొనేందుకు ఉపాయోగిస్తాం.

ఉదాహరణ-1:



## ❖ Mind Mapping:

- ఒక విషయం / భావనకు సంబంధించిన సాధారణీకరణలు, సూత్రాలను వాటిలోని అంశాలను గురించి వాఖ్యానించు సందర్భంలో “ మైండ్ మ్యాప్” ను ఉపయోగిస్తారు.
- అభ్యసించిన అంశాన్ని **పునర్వమర్శ** చేసుకొను సందర్భంలో ఉపయోగించవచ్చు.

**Video Play**

## 1. KWL (వ్యూహం):

**What I know? What I want to know ? What I learnt**

- ✓ ఏమి తెలుసు?
- ✓ ఏమి తెలియాలి ?

} Pre Reading

- ✓ ఏమి తెలుసుకున్నాను → Post Reading

- వారికేం తెలుసు అడగాలి. వాళ్ళ అభిప్రాయాలు వినాలి
- ఉన్నపూర్వ జ్ఞానాన్ని ఆసక్తిని వారి అవగాహనను నేర్చుకుంటున్నామనే స్పృహతో తెలుసుకోవడం జరగాలి.
- **ఇందులో ముందుగా ఊహించడానికి, తాము ఊహించిన దానికి వాస్తవాలతో పోల్చడానికి ఆసక్తికరమైన అభ్యసనానికి అవకాశం ఉంటుంది**

# K-W-L Chart

Class:- 5th Topic Name: మన జెండా

| K<br>(What I know?) | W<br>(What I want to know ?) | L<br>(What I learnt) |
| --- | --- | --- |
| జెండాలో మూడు రంగులు ఉంటాయి | జెండా లో ఉండే మూడు రంగులు దేనికి చిహ్నం/సంకేతం? | తెలుపు-శాంతి, నిజాయితి<br>కాషాయం-త్యాగం, ఆత్మ స్థైర్యం<br>ఆకుపచ్చ-పచ్చదనం, విశ్వశానియత |
| మద్యలో చక్రం ఉంటుంది | జెండా మద్యలో ఉండే చక్రం పేరు ఏమిటి? దాని అర్థం ఏమిటి? | అశోక చక్రంలో ఉండే 24 ఆకులు ప్రతి భారతీయుడు 24 గంటలు అలసట లేకుండా పనిచేయాలని సూచిస్తుంది. |
| రెండు సార్లు జెండా పండుగా చేస్తాం | జెండా పండుగా రెండు సార్లు ఎందుకు జరుపుకుంటాం? | స్వాతంత్ర్యం వచ్చినందుకు మరియు మన రాజ్యాంగం అమలులో వచ్చినందుకు |

# Play Video

https://www.youtube.com/watch?v=MCwHbPowvsE

## నృత్యాభినయం:-( Choreography)

- విద్యార్థులు తాము విన్న చదివిన తెలుసుకున్న అంశాలను స్వయంగా అభినయంతో నృత్య రూపం ప్రదర్శించడం
- ఇందులో నృత్యరూపక పాఠ్యాంశాలను ప్రదర్శించడానికి అవకాశం ఉంటుంది. ఇందుకు ముందుగా పాఠ్యాంశాన్ని చదివించి పాత్రలను నిర్ణయించాలి
- ప్రతి సన్నివేశ దృశ్యాలకు కూడా పిల్లల్ని ఎంపిక చేయాలి, అంటే వృక్షాలూ, పొదలూ నీటి మడుగులు........

**ఉదాహరణ:-** బెల్లంలడ్డు ఎలుక విందు లాంటి గేయ కథలు.

# ఏకపాత్రాభినయం

- వ్యక్తిగతంగా సొంతంగా విద్యార్థి చేత పాత్రోచితంగా అభినయం చేయించడం.
- ఏదైనా ఒక పాఠ్యాంశం గాని లేదా అందులోని ఒక పాత్ర మాట్లాడిన కానీ తీసుకొని వ్యక్తిగతంగా సొంతంగా విద్యార్థి చేత పాత్రోచితంగా అభినయం చేయించడం నే ఏకపాత్రాభినయం అంటారు.

ఉదాహరణ:-పిసినారి పాపయ్య పాత్ర (నీడ ఖరీదు)

పాత్రాభినయం వల్ల పాత్ర స్వభావం గురించి లక్షణాల గురించి అవగాహన ఏర్పడుతుంది

## మూఖాభినయం:-(Mime):-

- మౌనంగా అభినయిస్తూ భావవ్యక్తీకరణ చేయడమే మౌఖిక అభినయం
- ఒక సంఘటన గాని సన్నివేశాన్ని గాని ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో అభినయించి చూపడాన్ని మౌఖిక అభినయం అంటారు
- ఇందులో డైలాగులు బ్యాక్ గ్రౌండ్లు నటించడమే ఉంటుంది

ఉదాహరణ :-

నాలుగవ తరగతిలో ఎలుక విందు సంఘటనలను అభినయం చేయించడం

https://www.youtube.com/watch?v=mpAlIqd9yCo

## ❖ కృత్యాలు (Activities):

❖ ఒక భావనకు సంబంధించి జ్ఞాన నిర్మాణం చేసుకొనుటకు ముందుగా పిల్లలు తగిన పూర్వజ్ఞానాన్ని పొంది ఉన్నారా?లేదా? తెలుసుకొనుటకు కృత్యాలు నిర్వహించవచ్చు.

❖ కృత్యాలను వాటి స్వభావాన్ని బట్టి వ్యక్తిగతంగా/జట్లలో/ పూర్తి తరగతిలో నిర్వహించవచ్చు.

➢ "పని చేయడం ద్వారా అభ్యసించడం" ద్వారా భావనలను అవగాహన చేసుకొనుటకు ఈ పద్ధతిని వాడవచ్చు.

ఉదాహరణకు:- పాఠ్యపుస్తకంలోని పఠన కృత్యాలు చదవడం, రాయడం, పదజాలం వంటివాటిని నిర్వహించాలి.

## ❖ చర్చ (Discussion)

- బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పిల్లలు నేర్చుకోబోయే భావనను పరిచయం చేయుటకు వివిధ సందర్భాలను పూర్తి తరగతిలో చర్చించడం

ఉదాహరణ;-

ఆహారం వృథా ఎలా జరుగుతున్నది ?వృథాను అరికట్టడానికి మనం ఏం చేయాలి

(అన్నం 5వ తరగతి )

## అవగాహన - ప్రదర్శన :- (Self Understanding – Expression):-

ఏదేని అంశానికి సంబంధించిన విషయాన్నిపిల్లల తమకు తాము చదివే, అర్థం చేసుకొని దాన్ని ఏకపాత్రాభినయ రూపంలోనూనాటకీకరణ రూపంలోనూ తోలుబొమ్మలాట రూపంలోనూ ఇలా ఏ రూపం అనేదివాళ్లే నిర్ణయించుకొని ప్రదర్శించాల్సి ఉంటుంది

**ఉదాహరణ:-**

ఎవరుభాద్యులు  పాఠం (4వ తరగతి),

ఎలుక విందు (4వ తరగతి),

నీడ ఖరీదు (5 వ తరగతి),

గోపిడప్పుకథ (5 తరగతి)

**నీడా ఖరీదు----వీడియో**

https://www.youtube.com/watch?v=SSrxKgtItFo

**ఎవరు బాధ్యులు----వీడియో**

https://www.youtube.com/watch?v=6Up6SZoFKJA

## క్లోజ్ టెస్ట్:-(Close Test Technique):-

ఈ విధానం చదవడం ద్వారా అర్థం చేసుకున్న సామర్థ్యాన్ని పెంచడానికి ఉపయోగపడే వ్యూహం. ఇందులో ఒక అంశంలో ప్రతి ఐదవ పదాన్ని తొలగించి ఇస్తారు దాన్ని చదువుకుంటూ తొలగించిన స్థానంలోని పదాన్ని ఊహించి నింపాలి.

## సాహిత్య కార్యక్రమాలు:- (Literature activities):-

చదివిన అంశం గురించి పదజాలం, సామెతలు, చదివిన అంశం లోని భాష గొప్పతనం గురించి, చదివిన అంశం పై చిత్రాలు, గేయం, చదివిన అంశం పై ప్రశ్నలు తయారు చేయమని, వ్యాఖ్యానం రాయమని చెప్పవచ్చు

## జిగ్ సా విధానం (Zigsaw Technique):-

- ఈ విధానంలో ఒక అంశం కు సంబంధించిన విషయాన్ని పేరాలుగా విభజించాలి అట్లే పిల్లలను జట్లుగా చేయాలి.
- ఒక్కొక్క జట్టుకు ఒక్కో భాగాన్ని పంచాలి ఎవరి అంతలో వారు చదువుకోవాలి.
- పూర్తి అవగాహన చేసుకోవాలి అందరు కలిసి వారు చదివిన భాగంపై అనుభవాలను పంచుకొని దానిపై సంపూర్ణ అవగాహనకు రావాలి.
- తర్వాత ఒక్కొక్క జట్టు తాము చదివిన అంశం గురించి వివరిస్తారు. మిగతా వారు అడిగే  సందేహాలను నివృత్తి చేయాలి.

## పుస్తక సమీక్షలు నిర్వహించడం
## (Books Review, Read and Reflect)



- పిల్లల పఠన అభిలాషను పెంపొందించడానికి
- పిల్లలు చదివిన వాటిపై సమీక్షలు నిర్వహించాలి
- వాళ్ళు చదివిన పుస్తకం చదివిన అంశంపై అభిప్రాయం చెప్పండి
- వాళ్లు చదివిన పుస్తకం పేరేంటి?
- చదువుతున్నప్పుడు వాళ్ళ అనుభూతులను చెప్పండి.
- చదువుతున్నప్పుడు వాళ్ళ అనుభూతులు చెప్పండి చదివిన అంశం లోని పాత్రల గురించి సంఘటనల గురించి చెప్పండి మాట్లాడండి
- కవి ఏ ఉద్దేశంతో ఆ అంశాన్ని రాశారో చర్చించండి

# TLM Videos play

# ASSESSEMENT

QUESTION AND ANSWERS

# Feed Back


EVERY ENDING
IS REALLY JUST A
NEW BEGINNING
THANK YOU
24Slides

# PROCESS OF LOC ACHIEVEMENT – STARTEGY

1. అభ్యసన ఫలితం (LOC)
2. సంబంధిత భావన (Related Concepts)
3. పూర్వ భావనలు (Pre-Requisite)
4. బోధన ప్రక్రియ (Pedagogical Process)
5. కావలసిన వనరులు
6. విధానపరమైన పరిజ్ఞానం/నిర్వహణ (Procedural knowledge)
7. చర్చాంశాలు
8. అధనపు కృత్యం / విస్తృత అభ్యసనం

# DAY - 2

# Session – 3

## (12.15 PM  to 1.15 PM)

# ICE BREAK ACTIVETY

రూపిక, సంధ్యతో ఇలా అంది ! అమ్మ మీ నాన్న వాళ్ళ అమ్మ వాళ్ళ కూతురి కొడుకు వాళ్ళ భార్య వాళ్ళ కొడుకికి నేను అమీ అవుతాను.

| | |
|---|---|
| 1 కోడలు | 2 మరదలు |
| 3చెల్లెలు | 4. అత్తమ్మ |

# ASSIGNMENT-2

# INDIVIDUAL EXERCISE-2

(అభ్యసన ఫలితాల బోధన వ్యూహాలను రాయడం మరియు ప్రదర్శించడం

# LOC Achievement Strategy Sheet

తరగతి: సబ్జెక్టు: గ్రూప్ పేరు-

| విషయాంశం | అభ్యాసన ఫలితం | సంబంధిత భావనలు | కావలసిన పూర్వ భావనలు | బోధన ప్రక్రియ | కావలసిన వనరులు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

# Feedback

**Duration : 8-10 Minutes**

# LUNCH BREAK

**(1.15 pm to 2.00 pm)**

# ఒక్క నిమిషం ఆలోచిద్దాం!



అభ్యసనం అంటే ఏమిటి?